కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల టౌన్‌ప్లానింగ్‌లో బదిలీలు

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్27 : కుత్బుల్లాపూర్-గాజులరామారం సర్కిళ్ల పరిధిలోని టౌన్‌ప్లానింగ్ విభాగంలో పని చేస్తున్న డీసీపీతో పాటు ఏ-సెక్షన్ అధికారులు బదిలీ అయ్యారు. గాజులరామారం డీసీపీగా పని చేస్తున్న సంతోష్‌కుమార్ ఖైరతాబాద్ జోనల్‌కు బదిలీ అయ్యారు. గాజులరామారం సర్కిళ్ల కార్యాలయంలో సెక్షన్ అధికారులుగా పని చేస్తున్న నరేశ్ బదిలీపై గోషామహల్‌కు, సంగీత మల్కాజిగిరికి, కుత్బుల్లాపూర్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్‌లో సెక్షన్ అధికారిగా పని చేస్తున్న ప్రభావతి మూసాపేట్ సర్కిల్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. కాగా, వీరి స్థానాల్లో గాజులరామారం సర్కిల్‌కు ఇన్‌చార్జి ఏసీపీగా కూకట్‌పల్లి ఏసీపీ రమేశ్‌తోపాటు మల్కాజిగిరి నుంచి తుల్జారాం గాజులరామారం సెక్షన్ అధికారిగా బదిలీపై వచ్చినట్లు సమాచారం.

ఆది నుంచీ ఆ అధికారులపై విమర్శలే..

కుత్బుల్లాపూర్-గాజులరామారం సర్కిళ్ల కార్యాలయంలో డీసీపీగా పని చేసిన సంతోష్‌కుమార్‌తోపాటు సెక్షన్ అధికారులు నరేశ్, సంగీత, ప్రభావతిలపై ఆది నుంచి ఇక్కడ విమర్శలకు గురయ్యారు. డీసీపీ సంతోష్‌కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలన లేకుండా కేవలం కార్యాలయానికే పరిమితమయ్యారు. పైఅధికారి ఆంక్షలు పట్టింపు లేకుండా కిందిస్థాయిలో పని చేసిన నరేశ్, సంగీత, ప్రభావతిలు పనితీరు తీవ్రస్థాయిలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నారు.

ఇద్దరి అదృశ్యం

అజిత్‌బెహరా

జగద్గిరిగుట్ట, సెప్టెంబర్ 27: వేర్వేరు ఘటనల్లో ఇద్దరు వృద్ధులు అదృశ్యమయ్యారు. జగద్గిరిగుట్ట పోలీసుల కథనం ప్రకారం.. జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్పలో నివాసముండే రోహిత్‌బెహరా ఎలక్ట్రీషిన్. అతని తండ్రి అజిత్‌బెహరా(82)ఇంటివద్దే ఉంటాడు. శుక్రవారం వాకింగ్‌కు వెళ్లి ఇంటికి తిరిగిరాలేదు. అతడి ఆచూకీ కోసం ఎంత వెతికినా ఫలితం దక్కలేదు. దీంతో ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది.

మరో ఘటనలో..

శ్రీనివాసరావు

పాపిరెడ్డినగర్‌నగర్‌లో నివాసముండే శేఖర్‌రావు వ్యాపారి. ఆయన తండ్రి శ్రీనివాసరావు(73) ఈనెల 24 ఇంటి నుంచి స్కూటీపై బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆయన కోసం గాలించినా ఆచూకీ దొరకలేదు. కుమారుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు.

వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం

కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు

వైద్య పరీక్షలు చేయించుకొని వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలానగర్, సెప్టెంబర్ 27: వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం బాలానగర్ డివిజన్ పరిధి ఇందిరానగర్‌లో కంఫర్ట్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బీపీ, షుగర్ తదితర పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిరు పేదలకు వైద్య సేవలందించేందుకు కంఫర్ట్ మినిస్ట్రీస్ సేవా దృక్పథంతో ముందుకు రావడం సంతోషదాయకం అన్నారు. వైద్య పరీక్షలను స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం వైద్యం వ్యాపార దృక్పథంలో కొనసాగుతున్న తరుణంలో ఉచితంగా వైద్య సేవలందించడం అభినందనీయమన్నారు. వైద్య శిబిరంలో వైద్య పరీక్షలతో పాటు అవసరమైన వారికి మందులు సైతం ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం సంతోషదాయకం అన్నారు. మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, పేదలకు వైద్య సేవలందించాలని సూచించారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డి.సౌజన్య

వైద్య శిబిరంలో పాల్గొన్న కమిషనర్ సౌజన్య, డిప్యూటీ మేయర్ ధన్‌రాజు యాదవ్, మమత వైద్యశాల సీఈవో డా.శ్రీవిద్య తదితరులు

సుందరవైతన్య ఆశ్రమమంలోని చెత్తను సేకరిస్తున్న మున్సిపల్ సిబ్బంది

దుండిగల్, సెప్టెంబర్ 27: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యతగా భావించాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డి.సౌజన్య అన్నారు. స్వచ్ఛత హి సేవా-2024 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రగతినగర్‌లోని మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌లో కార్పొరేషన్‌లో పని చేస్తున్న ఉద్యోగులు, సిబ్బందికి బాచుపల్లిలోని మమత వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో పాల్గొన్న కార్మికులకు మమత వైద్యశాల సీఈవో డా.శ్రీవిద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతోపాటు అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరాన్ని కమిషనర్ సౌజన్య, కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్‌తో కలిసి ప్రారంభించారు.

- దుండిగల్ మున్సిపల్ పరిధిలో స్వచ్ఛత హి సేవా-2024లో భాగంగా శుక్రవారం కమిషనర్ కె.సత్యనారాయణ ఆధ్వర్యంలో దుండిగల్ వార్డులోని శ్రీసుందర చైతన్య ఆశ్రమం వద్ద స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. పర్యాటక స్థలాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వస్తువులు కానీ, కవర్లు కానీ వాడొద్దని సూచించారు. ఆశ్రమంలో ఉత్పత్తి అయ్యే తడి, పొడి చెత్తను రీసైక్లింగ్‌కు ఉపయోగించాలని వివరించారు. అదేవిధంగా అన్ని వార్డుల్లో ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేసి స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలని తెలిపారు. ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ పి.సాత్విక్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామచందర్, వార్డు ఆఫీసర్లు రవీందర్‌రెడ్డి, ప్రవీణ్, రమేశ్, జవాన్లు పాల్గొన్నారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య

మాదాపూర్, సెప్టెంబర్ 27:అనారోగ్యం, మానసిక ఒత్తిడితో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు కథనం ప్రకారం.. మియాపూర్ మయూరినగర్‌లోని దివ్యశ్రీ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న నెహ్రూ భార్య సాయి సింధూర(29), ఐటీ కంపెనీలో ఉద్యోగం చేస్తూ కుటుంబసభ్యులతో కలిసి నివాసం ఉంటుంది. కొన్ని రోజులుగా సాయిసింధూర ఆరోగ్యం బాగులేకపోవడంతో తీవ్ర ఒత్తిడికి గురైంది. ఈనెల 27న తాను నివాసం ఉంటున్న అపార్ట్‌మెంట్ 9వ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానాకు తరలించారు. అనంతరం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బాలానగర్/మాదాపూర్, సెప్టెంబర్ 27 : 33/11 కేవీ విద్యుత్ మరమ్మతు పనులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని బోయిన్‌పల్లి సెంట్రల్ బ్రేక్ డౌన్ (సీబీడీ) ఏడీఈ పణ్యాల శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ఎల్‌అండ్‌టీ ఫీడర్ పరిధిలోని గాంధీనగర్, ఎల్‌అండ్‌టీ వెంకటేశ్వరా స్కై టోన్స్ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం. 10 నుంచి 10.30గంటల వరకు రాజీవ్‌గాంధీనగర్ ఫీడర్ పరిధిలోని ఐడీప్రెష్ ఫుడ్స్, ఎస్ఆర్ ఎంటర్ ప్రైజెస్, దక్కన్స్ ప్రాంతాల్లో, 11 నుంచి 11.30గంటల వరకు రాజీవ్‌గాంధీనగర్ ఫీడర్‌లోని ఐడీప్రెష్ ఫుడ్స్, ఎస్ఆర్ ఎంటర్ ప్రైజెస్ దక్కన్స్ ప్రాంతాల్లో, 11.30 నుంచి 12గంటల వరకు సామ్రాట్, పెన్షన్‌లైన్ ఫీడర్ల పరిధిలోని గీతానగర్, రాజుకాలనీ, కల్యాణినగర్, సాయినగర్, సెయింట్ జోసెఫ్ స్కూలు, పోచమ్మ ఆలయం దగ్గర, సీతారాంపురం, కంసారి బజార్, దర్గీబస్తీ, ఖాదర్ జెండా, ఎంబీఎన్ ఎస్టీఎడ్ ప్రాంతాల్లో, మధ్యాహ్నం 12నుంచి 12.30గంటల వరకు కనాజీగూడ ఫీడర్ పరిధిలోని తిరుమల నగర్, గ్రీన్ ఫీల్స్‌కాలనీ, కానాజీగూడ, సాయినగర్, సాయినగర్ కాలనీ ప్రాంతాల్లో, మధ్యాహ్నం 1.30 నుంచి 2 పార్క్ వ్యూ ఎన్‌క్లేవ్ ఫీడర్ పరిధిలోని పార్క్‌వ్యూ ఎన్‌క్లేవ్, గ్రీన్ వ్యూ ఎన్‌క్లేవ్, ఫరీద్‌నగర్, అబ్రార్‌నగర్, మనో వికాస్‌నగర్, రిలయన్స్ విల్లా మార్ట్, రాయల్ ఎన్‌క్లేవ్, ఎస్ బీఐకాలనీ, ఆరావలీ ఎన్‌క్లేవ్ ప్రాంతాల్లో, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సెంట్రల్ ఎక్సైజ్ ఫీడర్ పరిధిలోని రాంగోపాల్ ఎన్‌క్లేవ్, మారుతినగర్, సాయి బాబా టెంపుల్, సిండికేట్ బ్యాంక్ కాలనీ, వైష్ణవి రెసిడెన్సీ, సాయి కృష్ణ రెసిడెన్సీ ప్రాంతాల్లో, మధ్యాహ్నం 3 నుంచి 4.30గంటల వరకు శ్రీసాయికాలనీ ఫీడర్ పరిధిలోని భారతీనగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నది. వినియోగదారులు సహకరించాలని కోరారు.

మాదాపూర్‌లో...

మాదాపూర్: ఫీడర్ మరమ్మతుల కారణంగా హఫీజ్‌పేట్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో తాత్కాలికంగా విద్యుత్‌ను నిలిపివేయనున్నట్లు ఎల్కట్రికల్ ఏఈ ఇంద్రసేనారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. 11 కేవీ విశ్వాంభర ఫీడర్ పరిధిలోనా శిల్పా ఎవెన్యూ, వాటర్ వర్క్స్, శ్రీలా గేట్ ఎల్1, ఎల్2, జీ1, జీ2 ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

స్వచ్ఛతలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి

రోడ్లను పరిశీలిస్తున్న మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

మాదాపూర్, సెప్టెంబర్ 27: జీహెచ్ఎంసీ అధికారిక అధ్యయన పర్యటనలో భాగంగా మేఘాలయ రాష్ట్ర రాజధాని షిల్లాంగ్ మున్సిపల్ బోర్డులోని వివిధ ప్రాంతాల్లో పారిశుధ్యం, వ్యర్థాల నిర్వహణలో అవలంభిస్తున్న విధి విధానాలను డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతరెడ్డి, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, దొడ్ల వెంకటేశ్ గౌడ్, మంజుల రఘునాథ్‌రెడ్డి మాధవరం రోజాదేవి రంగారావుతో కలిసి మేఘాలయ రాష్ట్ర రాజధాని షిల్లాంగ్‌లో స్వచ్ఛ గ్రామంగా పేరొందిన మాప్లీనాంగ్‌లో శుక్రవారం పర్యటించారు. అనంతరం ఆసియాలోనే అత్యంత పరిశుభ్ర నగరంగా గుర్తింపు పొందిన మాప్లీనాంగ్ గ్రామస్తులు పరిశుభ్రత కొరకు అనుసరిస్తున్న విధి విధానాలను గురించి వారిని అడిగి తెలుసుకున్నారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కబడ్డీ
అసోసియేషన్ అధ్యక్షుడిగా కాసాని వీరేశ్

వీరేశ్‌కు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్, జగదీశ్

దుండిగల్,సెప్టెంబర్ 27: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లికి చెందిన కాసాని వీరేశ్ ముదిరాజ్ ఎన్నికయ్యారు. శుక్రవారం బాచుపల్లిలోని అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన ఎన్నికల్లో జిల్లా పరిధిలోని మొత్తం 15 మండలాలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొని కాసాని వీరేశ్ ముదిరాజ్‌ను జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనతోపాటు ప్రధాన కార్యదర్శిగా చంద్రహాస్, ఉపాధ్యక్షులుగా తిరుమల్‌రెడ్డి, కోశాధికారిగా జీవి.సుబ్రమణ్యం, జాయింట్ సెక్రటరీగా రమాదేవి, కార్యవర్గ సభ్యులుగా జాహంగీర్, కృష్ణవినీల ఎన్నికయ్యారు. తెలంగాణ కబడ్డీ సంఘం నిబంధనలకు లోబడి నిర్వహించిన ఈ ఎన్నికల పరిశీలకులుగా సంఘం స్టేట్ జాయింట్ సెక్రటరీ నర్సింగరావు, డిప్యూటీ ఎస్‌వో సుధాకర్‌రావు, సీఐ మహేందర్‌రెడ్డి వ్యవహరించగా.. హైకోర్టు అడ్వకేట్లు శ్రీనివాస్, దేవేందర్‌లు రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరించారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి తెలంగాణ కబడ్డీ సంఘం అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జగదీశ్ యాదవ్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు కాసాని వీరేశ్‌ముదిరాజ్‌తో పాటు కార్యవర్గాన్ని అభినందించారు.

తెలంగాణ వాదానికి ప్రతీక కొండా లక్ష్మణ్


జగద్గిరిగుట్టలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్, నేతలు

మాదాపూర్ : కొండాపూర్ 8వ పోలీస్ బెటాలియన్‌లో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కమాండెంట్ సి.సన్నీ, అసిస్టెంట్ కమాండెంట్ సిత్రం, రెహమాన్

జగద్గిరిగుట్ట/కుత్బుల్లాపూర్/దుండిగల్/మాదాపూర్, సెప్టెంబర్ 27: చేనేత రంగంకోసం తన జీవితాన్ని త్యాగం చేసిన కొండాలక్ష్మణ్ బాపూజీ తెలంగాణ వాదానికి ప్రతీక అని ఎమ్మెల్యే వివేకానంద్ కొనియాడారు. కొండా లక్ష్మణ్ జయంతి సందర్భంగా శుక్రవారం జగద్గిరిగుట్టలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొండాలక్ష్మణ్ చూపిన మార్గం అనుసరించాలని సూచించారు. రాష్ట్ర సాధనలో ఆయన సేవలు తెలంగాణా వాసులు మరువలేనివన్నారు. దత్తాత్రేయ, అశోక్, శంకరయ్య, వేణుయాదవ్, గోపాల్, లక్ష్మీనాథ్, మారయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే కార్పొరేటర్ జగన్, కాంగ్రెస్ నేత ఐలయ్య కొండా లక్ష్మణ్ జయంతి నిర్వహించి నివాళులర్పించారు. పద్మశాలి సంఘంనేతలు పాల్గొన్నారు.

■ కుత్బుల్లాపూర్ : కొంపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి నిర్వహించారు. ఈ వేడుకల్లో హాజరైన చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్యనాయక్, కమిషనర్ శ్రీహరి, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

■ కుత్బుల్లాపూర్ : కొంపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసిన చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్యనాయక్, కమిషనర్ శ్రీహరి, కౌన్సిలర్లు, సిబ్బంది తదితలు పాల్గొన్నారు.

కష్టపడి పని చేసే వారికి కాంగ్రెస్ గుర్తింపునిస్తుంది

కష్టపడి పని చేసే వారికి కాంగ్రెస్ పార్టీ తగిన గుర్తింపునిస్తుందని మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జీ పట్నం సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం భరత్‌నగర్ మార్కెట్‌లో కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జీ బండి రమేశ్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి రైతుబజార్ మార్కెట్ కమిటీ చైర్మన్ కె.పుష్పరెడ్డి, వైస్ చైర్మన్ జి.ప్రకాశ్ ముదిరాజ్‌లతో పాటు మరో 16 మంది డైరెక్టర్లుగా పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్నం సునితా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే ప్రధానమని కష్టపడే వారికి తగిన సమయంలో తగిన గుర్తింపు లభించడం ఖాయం అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీశ్‌రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

- బాలానగర్, సెప్టెంబర్ 27

భగత్‌సింగ్ పోరాటం ఆదర్శం

జగద్గిరిగుట్ట, సెప్టెంబర్ 27: స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసి ప్రాణత్యాగం చేసిన భగత్‌సింగ్ జీవితం ఆదర్శనీయమని నేతలు అన్నారు. ఆయన జయంతి శుక్రవారం జగద్గిరిగుట్టలో ఘనంగా జరిపి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలు పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సోషలిజం ద్వారా సమానత్వం వస్తుందని ఆయన విశ్వసించారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నేతలు ఉమామహేశ్, ప్రవీణ్, హరనాథ్, వెంకటేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

పార్క్ స్థలాన్ని కాపాడేందుకు సీపీఎం పోరాటం

బాలానగర్, సెప్టెంబర్ 27: రూ.7కోట్ల విలువ గల నవజీవన్‌నగర్ పార్క్ స్థలాన్ని కబ్జాదారుల నుంచి కాపాడాలని సీపీఎం పార్టీ బాలానగర్ మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ అన్నారు. శుక్రవారం నవజీవన్‌నగర్ పార్క్ స్థలం వద్ద పలువురు సీపీఎం నేతలు కబ్జాకు పాల్పడుతున్న తీరుపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ.. బాలానగర్ మండల రెవెన్యూ పరిధిలోని సర్వే నం.69 ప్రకారం 11 గుంటల ప్రభుత్వ భూమిని బస్తీవాసులకు ఉపయోగపడేవిధంగా పార్క్ ఏర్పాటు చేయాలని స్థలాన్ని కేటాయించారని గుర్తు చేశారు. అనంతరం పార్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నవజీవన్‌నగర్ పార్క్‌ను కాపాడుకునే బాధ్యత మనందరిపైన ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ బాలానగర్‌శాఖ కార్యదర్శి పిశంకర్, సభ్యులు జగన్, సుగుణ పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణలో భాగంగా ఆక్రమణల తొలగింపు

మాదాపూర్‌లోని హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్ ఎదురుగా రోడ్డు విస్తరణలో భాగంగా ఆక్రమణలను శుక్రవారం చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ మోహన్‌రెడ్డి పరిశీలించారు. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ డీసీ ఆదేశాల మేరకు సిబ్బందితో కలిసి ఆక్రమణలను తొలగించారు. ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా రోడ్డు విస్తరణలో భాగంగా ఆక్రమణలను తొలగించినట్లు డీసీ తెలిపారు.

గర్భిణులు ఆరోగ్యంగా ఉంటేనే పిల్లలు బాగుంటారు..

కిమ్స్ వైద్య సిబ్బందితో కలిసి మిసెస్ మామ్స్ 7వ సీజన్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కిమ్స్ కొండాపూర్ మెడికల్ డైరెక్టర్, డాక్టర్ శిల్పిరెడ్డి

మాదాపూర్, సెప్టెంబర్ 27: గర్భిణులు ఆరోగ్యంగా ఉంటేనే పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని కిమ్స్ కొండాపూర్ మెడికల్ డైరెక్టర్, డాక్టర్ శిల్పిరెడ్డి అన్నారు. కొండాపూర్‌లోని కిమ్స్ కడల్స్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మిసెస్ మామ్స్ కార్యక్రమానికి చెందిన బ్రోచర్‌ను డాక్టర్ శిల్పిరెడ్డి, సీఓఓ సుధాకర్‌తోపాటు వైద్యులతో కలిసి ఆవిష్కరించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణీ మహిళలు ఎల్లప్పుడు ఆరోగ్యంగా, శారీరక వ్యాయామాలు చేస్తూ తమ ఆరోగ్యంతో పాటు పుట్టబోయే పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. గర్భిణీలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని వారి ఆరోగ్యం, సాధారణ ప్రసవాలతోపాటు గర్భిణులు తమ అనుభవాలను పంచుకోవడానికి కిమ్స్ కడల్స్ వేదికగా నిలిచిందన్నారు. మిసెస్ మామ్స్ సీజన్‌ను తెలంగాణలోని హైదరాబాద్, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్, సిద్ధిపేట ప్రాంతాల్లో నిర్వహిస్తున్నట్లు డాక్టర్ శిల్పిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 29న ప్రారంభమై డిసెంబర్ 1న హైదరాబాద్‌లో జరిగే గ్రాండ్ ఫినాలేతో ముగియనున్నట్లు తెలిపారు. ఇందులో గర్భం దాల్చడం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయాల్సిన వ్యాయామాలు, పిల్లల సంరక్షణ, యోగా తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నారు. మిసెస్ మామ్స్‌లో ఇంటరాక్టివ్ వర్క్ షాపులు, సెషన్లతో పాటు గర్భిణులకు కొన్ని పద్ధతులతో కూడిన ప్రాక్టికల్ టిప్స్‌ను గురించి వివరిస్తు సంపూర్ణ అనుభవాన్ని అందిస్తారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ,మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్ రాజు అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తున్నామని శంభీపూర్‌రాజు అన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనాలని పలు ఆలయాలకు చెందిన పూజారులు, ఆలయ కమిటీల ప్రతినిధులు ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజుకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. *- దుండిగల్, సెప్టెంబర్ 27*

ఫారెస్ట్ అకాడమీలో రీజినల్ స్పోర్ట్స్ మీట్-24

క్రీడలను ప్రారంభిస్తున్న అటవీశాఖ ఉన్నతాధికారి డా.సి.సువర్ణ తదితరులు

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 27: చార్మినార్ సర్కిల్ రీజినల్ స్పోర్ట్స్ మీట్-24 తెలంగాణ స్టేట్ ఫారెస్ట్ అకాడమీ దూలపల్లిలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ క్రీడల్లో రంగారెడ్డి జిల్లా, జూపార్క్, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాలు, హైదరాబాద్ హెడ్ ఆఫీసు, ఎఫ్‌సీఆర్ఐ కళాశాల, టీఎస్ఎఫ్‌డీసీ, జీహెచ్ఎంసీ, హెచ్‌యూఎండీఏ, వికారాబాద్ జిల్లా, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ ఫారెస్ట్ అకాడమీలకు చెందిన 255 మంది ఆయా హోదాలకు చెందిన అటవీ అధికారులు క్రీడల్లో పాల్గొన్నారు. కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి క్రీడలను ఉన్నతాధికారి డా.సి.సువర్ణ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'ఎంఎల్ఆర్ఐటీఎం, ఫార్మసీ'లో ఘనంగా క్రీడా ఉత్సవాలు

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులతో ఎంఎల్ఆర్ విద్యాసంస్థల అధినేత మర్రిలక్ష్మణ్‌రెడ్డి

దుండిగల్,సెప్టెంబర్ 27: దుండిగల్‌లోని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్(ఎంఎల్ఆర్ఐటీఎం), ఫార్మసీ కళాశాలలో శుక్రవారం ఘనంగా క్రీడా ఉత్సవాలను కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ పోటీల్లో రాష్ట్రంలోని పలు విశ్వ విద్యాలయాల నుంచి, జేఎన్‌టీయూహెచ్ పరిధిలోని ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాలల నుంచి వచ్చిన క్రీడాకారులు వివిధ రకాలైన క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. ఇందులో ముఖ్యంగా క్రికెట్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్ క్రీడలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మర్రి లక్ష్మణ్‌రెడ్డి మాట్లాడుతూ.. క్రీడలు విద్యార్థుల జీవితంలో ప్రధాన పాత్ర పోషిస్తాయని, క్రీడల వల్ల ఎన్నో లాభాలున్నాయని, నిజానికి విద్యార్థులను ప్లేగ్రౌండ్‌కు అలవాటు చేయడం ఎంతో మంచిదన్నారు. విద్యార్థులు ఆర